సాక్షి
విజయనగరం
శనివారం । 27 । జనవరి । 2024



నియామక పత్రాలు అందజేత
జెడ్పీ పరిధిలో పదోన్నతులు పొందిన ఉద్యోగులు, కారుణ్య నియామకాల్లో ఉద్యోగం పొందిన వారికి జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు ఉత్తర్వులు అందజేశారు. - 8లో



అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి - 8లో
భోగాపురం మండలం మహరాజుపేటకు చెందిన అప్పయ్యమ్మ(76) తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది.



సెంచూరియన్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలు - 8లో
టెక్కలి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో తొమ్మిది సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను వీసీ పి.కె.మహంతి శుక్రవారం ప్రారంభించారు.

న్యూస్‌రీల్

శ్రీనివాస్‌కు అభినందనల జల్లు



ఆరాధ్యుల శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్ డీఐజీ

విజయనగరం క్రైమ్: సీఆర్‌పీఎఫ్ డీఐజీగా విధులు నిర్వహిస్తున్న ఆరాధ్యుల శ్రీనివాస్‌కు ప్రెసిడెంట్ పోలీస్‌మెడల్‌కు ఎంపిక చేస్తూ కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. 1991లో సీఆర్‌పీఎఫ్‌లో చేరిన శ్రీనివాస్ భారతదేశమంతటా విధులు నిర్వహించారు. జమ్మూకశ్మీర్, నార్త్ ఈస్ట్, నక్సల్స్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో పనిచేశారు. 2013లో మెరిటీరియస్ సర్వీసెస్ అవార్డు కైవసం చేసుకున్నారు. విజయనగరానికి చెందిన శ్రీనివాస్ ప్రస్తుతం హైదరాబాద్‌లో సెటిలయ్యారు. ఆయనకు స్థానికులు అభినందనలు తెలిపారు.

వచ్చేనెల 4న వ్యాకులమాత యాత్ర



కొండదాబాల చర్చిలో దివ్యబలి పూజను నిర్వహిస్తున్న ఫాదర్స్

కొత్తవలస: మండలంలోని కొండదాబాల వ్యాకులమాత యాత్ర ఫిబ్రవరి 4న జరగనుందని ఆ క్షేత్ర విచారణకర్త గురుశ్రీ డాక్టర్ గొంగాడ రాజు తెలిపారు. వచ్చేనెల 2వ తేదీ వరకు జరగనున్న నవదిన పూజాప్రార్థనలో భాగంగా దివ్యబలిపూజను శుక్రవారం ప్రారంభించారు. ఫాదర్ వై.వి.రమేష్ పతావిష్కరణ చేశారు. ఫాదర్ ప్రభాకర్, వేళాంగిణి, జోజయ్య, గొంగడ రాజు, వై.వి.రమేష్‌లు అతిపరిశుద్ధ దివ్య బలి పూజను సమర్పించారు.

కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకలు



కలెక్టరేట్‌లో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న జేసీ మయూర్ అశోక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్

విజయనగరం అర్బన్: దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో, ప్రధానిమోదీ భారత్ వికాస్ సంకల్ప్ యాత్ర చేపట్టారని, ఈ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఎన్నికలు ప్రజాస్వామ్య మనుగడకు అత్యంత కీలకమని, ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డీఆర్వో ఎస్.డి.అనిత, కలెక్టరేట్ ఏఓ దేవ్ ప్రసాద్ పాల్గొన్నారు.

కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లకు బదిలీ

విజయనగరం: మున్సిపల్ శాఖ పరిధిలోని వివిధ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న కమిషనర్‌లు, అసిస్టెంట్ కమిషనర్‌లకు బదిలీ అయింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం కమిషనర్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. విజనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రెడ్డి శ్రీరాములనాయుడును మాతృశాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.మల్లయ్యనాయుడును నియమించారు. విజయనగరం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.వి.డి.ప్రసాదరావును గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌గా నియామకంకాగా, ఆయన స్థానంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యదర్శి సీహెచ్ తిరుమలరావు అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు.

- బొబ్బిలి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను విశాఖ జీవీఎంసీకి బదిలీ చేయగా ఆయన స్థానంలో విశాఖ జీవీఎంసీలో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్.రామలక్ష్మిని నియమించారు.
- బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సీహెచ్ సత్యనారాయణ నియామకమయ్యారు.
- పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న జె.రామప్పలనాయుడును రాజాం బదిలీ చేయగా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.సింహాచలంను అక్కడకు బదిలీ చేశారు.
- సాలూరు మున్సిపల్ కమిషనర్‌గా గ్రేటర్ విశాఖ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.వెంకటరమణ బాధ్యతలు చేపట్టనున్నారు.

గణతంత్ర వేడుకల్లో ప్రగతి మంత్రం



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

- అభివృద్ధి, సంక్షేమ పథకాలతో విజయనగరం జిల్లా ముందంజ
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకంకానున్న భోగాపురం విమానాశ్రయం
- జిల్లా వైద్య రంగ చరిత్రలో ప్రభుత్వ వైద్య కళాశాల ఓ మైలురాయి
- టెండర్ల దశలో చింతపల్లి ఫిషింగ్ జెట్టీ నిర్మాణం
- గణతంత్ర వేడుకల్లో ప్రగతి మంత్రాన్ని వినిపించిన కలెక్టర్ నాగలక్ష్మి



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి



ప్రజాప్రతినిధులకు అభివాదం చేస్తున్న కలెక్టర్



డాగ్ స్క్వాడ్ విన్యాసం



మహిళా పోలీసుల కవాతు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: విజయనగరం జిల్లా అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. గణతంత్ర వేడుకలు సాక్షిగా జిల్లాలో జరిగిన అభివృద్ధిని గణాంకాలతో వివరించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామికం, పర్యాటక రంగాల్లో జిల్లా దూసుకుపోతోందన్నారు. ప్రజల్లో 'నవరత్న'వికాసం స్పష్టం కనిపిస్తోందని తెలిపారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం వేదికగా శుక్రవారం సాగిన గణతంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జాతీయ జెండాను కలెక్టర్ ఎగురవేశారు. అనంతరం ఎస్పీ దీపిక అధ్యక్షతన పరేడ్ కమాండర్ టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని చెప్పారు. దేశం గర్వపడేలా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, జిల్లా వాసుల చిరకాలవాంఛ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సాకారమయ్యాయన్నారు. పలు జాతీయ రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. జిల్లా ప్రగతిని వివరించారు. ఆమె మాటల్లోనే...

- రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసిన సందర్భంగా సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలు ఘనంగా నిర్వహించాం.
- వివిధ వర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకునే లక్ష్యంతో రాష్ట్రం ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 19 నుంచి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకూ 4,55,909 కుటుంబాలకు సంబంధించి 10,97,089 మంది వ్యక్తుల వివరాలు తీసుకున్నారు.
- ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో గ్రామీణ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచి ప్రోత్సహించడానికి వీలుగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్, క్రికెట్ క్రీడలలో పోటీలను నిర్వహిస్తున్నాం.
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నేటివరకు సుమారు రూ.100 కోట్ల విలువైన 3,208 పనులు ప్రతిపాదించారు. వాటిలో రూ.96 కోట్ల విలువైన 3,073 పనులు మంజూరయ్యాయి.
- ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే నాణ్యమైన పరిష్కారం చూపేందుకుగాను క్షేత్ర స్థాయిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా 4.86 లక్షల మందికి ప్రభుత్వ సేవలను అందించాం.
- గత ఏడాది మే 3న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిభివృద్ధిలో కీలకంగా మారనుంది. రూ.4,727 కోట్ల అంచనా వ్యయంతో మొదటి దశ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 2025 నాటికి పూర్తవుతుంది.
- జిల్లా వైద్య రంగ చరిత్రలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు ఓ మైలురాయి. 70 ఎకరాల్లో రూ.500 కోట్లతో ప్రభుత్వం నిర్మించింది.
- కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.835 కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 519 ఎకరాల భూమితో పాటు మంచినీటి సరఫరాకు రూ.7 కోట్లు, అనుసంధాన రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.16 కోట్లు, విద్యుత్ సదుపాయానికి రూ.3.34 కోట్లు కేటాయించింది.
- రైతుభరోసా–పీఎం కిసాన్ పథకం కింద ఈ ఏడాది రెండు విడతల్లో 2.63 లక్షల రైతు కుటుంబాలకు రూ.302.57 కోట్లను ప్రభుత్వం అందించింది.
- జిల్లాలో చిరుధాన్యాల సాగును, ప్రాసెసింగ్ యూనిట్‌లను ప్రోత్సహిస్తున్నాం. ఇటీవలే ఎల్.కోట మండలం కల్లేపల్లిరేగలో రూ.2.50 కోట్లతో ఏర్పాటుచేసిన ఆరోగ్య మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.
- ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే తగిన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి గత సెప్టెంబర్ 23న శ్రీకారం చుట్టిన జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంతవరకు 1,119 మెడికల్ క్యాంపులను నిర్వహించాం.



జామి కేజీబీవీ బాలికలకు ప్రథమ బహుమతి అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, చిత్రంలో ఎస్పీ, జేసీ



- విశాఖపట్టణం నుంచి రాయ్‌పూర్ వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులు జోరుగా సాగుతున్నాయి. దీని అంచనా వ్యయం రూ.15,400 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం రూ.3,778 కోట్లను భరిస్తోంది. అలాగే, రాజాపులోవ నుంచి సాలూరు వరకు 91 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణం రూ.221 కోట్లతో పూర్తయింది. ఎన్‌హెచ్–51 జాతీయ రహదారి పనులు వెంకయ్యపాలెం నుంచి రామవరం బ్రిడ్జి వరకు 27 కిలోమీటర్ల పొడవున రూ.80 కోట్లతో కొలిక్కి వచ్చాయి.
- పూసపాటిరేగ మండలం చింతపల్లి వద్ద రూ.23.74 కోట్ల అంచనా వ్యయంతో ఫిషింగ్ జెట్టీ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత ఏడాది మే నెలలో శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు టెండర్ల దశలో ఉన్నాయి.
- ప్రభుత్వ కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోనే ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇంతవరకు 375 గ్రామ సచివాలయాలకు, 291 రైతు భరోసా కేంద్రాలకు, 177 వెల్‌నెస్ కేంద్రాలకు భవనాల నిర్మాణం పూర్తయింది. మిగిలిన భవన నిర్మాణ పనులు ప్రగతిదశలో ఉన్నాయి.
- ఖరీఫ్‌లో 510 రైతు భరోసా కేంద్రాల ద్వారా 74,442 మంది రైతుల నుంచి 2.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. రూ.471 కోట్లు నేరుగా రైతుల ఖాతాలకే జమచేశాం.
- రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చింది. మనబడి నాడు–నేడు, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, ఇంగ్లిష్ మీడియం బోధన, ట్యాబ్‌ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టింది. మనబడి నాడు–నేడు కింద 1,561 పాఠశాలను రూ.422.47 కోట్లతో అభివృద్ధి చేశాం.
- నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 78,429 గృహాలు మంజూరయ్యాయి. పట్టణ ప్రజల కోసం రూ.391 కోట్లతో 6,368 ఇళ్లను టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించాం.
- ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ రుణాలు, జగనన్న తోడు వంటి పథకాల ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తోంది.
- ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా ఎస్.కోట మండలంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు అనుమతిస్తూ మెస్సర్స్ జేఎస్‌డబ్ల్యూ అల్యూమినియం లిమిటెడ్ కంపెనీకి అనుమతి ఇచ్చింది. 985.7 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. సుమారు రూ. 15531.36 కోట్ల పెట్టుబడితో వచ్చే పరిశ్రమల ద్వారా 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఏపీ మోడల్ స్కూల్ డెంకాడ విద్యార్థులు



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



విజయనగరం అర్బన్/ విజయనగరం రూరల్: పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో దేశ భక్తి, జాతీయ భావం ఉప్పొంగిలే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కొండవెలగాడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నమో నమో భారతాంబ, జామి కేజీబీవీ చిన్నారులు ఇదే మన భారతం, డెంకాడ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు దిస్ పే మరమత్ లెహర, చీపురుపల్లి బాలభవన్ విద్యార్థులు ఉందిలే మంచి కాలం ముందుముందున, ఫోర్ట్ సిటీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం నృత్యాలు అలరించాయి. డా.బి.ఆర్.అంబేడ్కర్ బాలయోగి గురుకులం చీపురుపల్లి, కొత్తవలస, నెల్లిమర్ల వారు ప్రదర్శించిన సంఘటన ఒక యజ్ఞం సమిధిగా మన జీవనం నృత్యం వైవిధ్యంగా నిలిచింది. పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా ఉండి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను అందుకుంది. సాంస్కృతిక కార్యక్రమాల, శకటాల ప్రదర్శనను తిలకించిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు డా.సురేష్‌బాబు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, నగర మేయర్ విజయలక్ష్మి, డీసీఎస్ చైర్‌పర్సన్ డా.అవనాపు భావన, జిల్లా జడ్జి సాయి కళ్యాణ చక్రవర్తి, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, ఎస్పీ ఎం.దీపిక, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డీఆర్వో అనిత, ఆర్డీఓ సూర్యకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జామి కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శనకు ప్రథమ బహుమతి

నృత్యప్రదర్శనల్లో కేజీబీవీ జామి బాలికల ప్రదర్శనకు ప్రథమ బహుమతి లభించింది. ఫోర్ట్ సిటీ స్కూల్ వారికి ద్వితీయ, చీపురుపల్లి బాలయోగి గురుకుల విద్యార్థులకు తృతీయ బహుమతులు లభించగా డెంకాడ ఏపీ మోడల్ స్కూల్ వారికి ప్రత్యేక బహుమతి లభించింది.

అభివృద్ధి ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన



డీఆర్‌డీఏ శాఖ శకటం (ప్రథమ బహుమతి)



నీటి యజమాన్య సంస్థ శకటం (ద్వితీయ బహుమతి)



విద్యాశాఖ, సమగ్ర శిక్షా శకటం (తృతీయ)

వ్యవసాయ, డీఆర్‌డీఏ, ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, విద్యాశాఖ, ఐసీడీఎస్, పోలీస్, పంచాయతీ రాజ్ తదితర శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలను ప్రదర్శించాయి. వీటిలో డీఆర్‌డీఏ పరిధిలో అమలవుతున్న వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ పింఛన్, వైఎస్సార్ చేయూత తదితర సంక్షేమ పథకాలతో వైవిధ్యంగా ఏర్పాటు చేసిన శకటానికి ప్రథమ బహుమతి లభించింది. ఇంటింటికీ కుళాయి అనే కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన ఆర్‌డబ్ల్యూఎస్ శకటానికి ద్వితీయ, ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శించిన డిజిటల్ తరగతులు, బైజూస్ శిక్షణ అంశాలతో ప్రదర్శించిన విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది.



కొండవెలగాడ జెడ్పీ హైస్కూల్ బాలికల నృత్యప్రదర్శన



ఫోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థుల నృత్య విన్యాసం



దేశభక్తి గీతానికి జామి కేజీబీవీ బాలికల నృత్యం



చీపురుపల్లి బాలభావన స్కూల్ విద్యార్థినుల నృత్యప్రదర్శన

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం రూరల్: జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీ సీఈఓ కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జెడ్పీ సీఈఓ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్య్ర సిద్ధికి కృషిచేసిన మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలన్నారు. త్రివిధ దళాల్లో ప్రాణాలకు తెగించి దేశ రక్షణకు కృషిచేస్తున్న సైనికుల సేవలను ఆయన కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని సామాజిక వర్గాలకు అందాలన్న రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. ఉత్తమ అవార్డులకు ఎంపికైన జెడ్పీ సీఈఓ, పంచాయతీరాజ్ ఎస్ఈ గుప్త, ఇతర జెడ్పీ సిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీనాయుడు, బొబ్బిలి, గంట్యాడ జెడ్పీటీసీ సభ్యులు ఎస్.శాంతకుమారి, వర్రి నరసింహమూర్తి, పీఆర్ ఈఈ కేజీజే నాయుడు, డీపీఓ శ్రీధర్‌రాజా పాల్గొన్నారు.

'సిద్ధం' సభను జయప్రదం చేయండి

- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి విప్ పాలవలస విక్రాంత్

రాజాం: భీమిలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శనివారం నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పిలుపునిచ్చారు. రాజాం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తలే రాజేష్‌తో కలిసి రాజాం మున్సిపాలిటీతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల పార్టీ శ్రేణులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రపై ఉంచిన నమ్మకాన్ని, చేసిన అభివృద్ధికి నిదర్శనంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, కరణం సుదర్శనరావు, వావిలపల్లి జగన్మోహనరావులు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు గేదెల వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, యూత్ అధ్యక్షులు వంజరాపు విజయ్‌కుమార్, గెడ్డాపు అప్పలనాయుడులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కోనారి అప్పారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సెంచూరియన్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలు



సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ పీకే మహంతి, సిబ్బంది

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో తొమ్మిది సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్‌లెన్స్ కేంద్రాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పరిశోధనలు జరపడానికి, పేటెంట్ పొందడానికి, పరిశోధన పత్రాల ముద్రణ, నూతన ఆవిష్కరణలకు ఇది ఒక మంచి వేదిక అని పేర్కొన్నారు. ఈ వేదికలో విద్యార్థులు, అధ్యాపకులు భాగస్వామ్యం కావడం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్‌ఎస్ వర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌ఈబీ ఏఈఎస్‌గా జీవన్ కిశోర్



ఏఈఎస్‌గా బాధ్యతలు చేపట్టిన జీవన్‌కిశోర్

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మన్యం జిల్లా ఎస్‌ఈబీ ఏఈఎస్‌గా జీవన్ కిశోర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఆవిర్భావం తరువాత ఏఈఎస్ పోస్టును నియమించడం ఇదే మొదటిసారి. ఆరు నెలల శిక్షణ కాలం అనంతరం పార్వతీపురం మన్యం జిల్లా ఏఈఎస్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిధిలో సారా, మద్యం అక్రమ రవాణా నిర్మూలనకు కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద నిఘా మరింత పటిష్టం చేసి తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు. జిల్లాకు ఒడిశా రాష్ట్ర సరిహద్దులు ఎక్కువగా ఉండడంతో ఆ రాష్ట్రంలో తయారైన సారాను దిగుమతి చేస్తున్నారని, ఈ విషయంపై దృష్టి సారించి ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాలలో ఇరురాష్ట్రాల అధికారులతో సంయుక్తంగా అంతర్రాష్ట్ర దాడులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. జిల్లాలో సారాను నిర్మూలించేందుకు సిబ్బంది సహకారంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.


సైనిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శాస్త్రి

విజయనగరం రూరల్: కోరుకొండ సైనిక పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్ఎస్ శాస్త్రిల ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. సైనిక పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పన్నెండో తరగతి విద్యార్థుల పాసింగ్ ఔట్ పరేడ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సైనిక పాఠశాల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్య



నీలంనాయుడు(ఫైల్)

సంతకవిటి: మండల పరిధిలోని పోతురాజుపేట గ్రామానికి చెందిన పోతురాజు నీలం నాయుడు(21) శుక్రవారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై ఏఎస్సై ఎం.వాసుదేవరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నీలం నాయుడు ప్రేమవ్యవహారం వికటించిన కారణంగా మనస్తాపం చెంది మండల పరిధిలోని మిర్తివలస గ్రామంలో గల తాతగారింట్లో పురుగు మందు తాగేశాడు. గమనించి హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా మృతి చెందారని, తండ్రి అచ్యుతరావు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై తెలిపారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹120	₹210	₹220

ప్రతిభకు ప్రశంసలు



ఏపీఎంఐపీ పథక సంచాలకుడు పీఎన్‌వీ లక్ష్మీనారాయణ



జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ వి.విశ్వేశ్వరరావు



ప్రణాళిక శాఖ సంయుక్త సంచాలకుడు, ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ



జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.రాజ్‌కుమార్



జిల్లా అటవీ శాఖాధికారి ఎస్.వెంకటేష్



ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సుధారాణి



పార్వతీపురం, విజయనగరం ప్రత్యే ఉపకలెక్టర్ బి.సుదర్శన దొర



విజయనగరం జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.సూర్యకళ



జిల్లా ప్రజారవాణా శాఖాధికారి చొక్కాకుల అప్పలనారాయణ



జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి కె.మధుసూదనరావు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖాధికారి కె.మీనాకుమారి



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుడు ఎ.కల్యాణ్ చక్రవర్తి



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)పథక సంచాలకుడు ఐ.సుధాకరరావు



గ్రామ, వార్డు సచివాలయ శాఖ డీఎల్‌డీఓ/జిల్లా ఇన్‌చార్జి జీఎస్ నిర్మలాదేవి



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు



జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి డి.రమేష్



పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.దక్షిణామూర్తి



రోడ్లు అండ్ బిల్డింగ్స్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె. విజయరత్నం



జిల్లా ఖజానా శాఖ ట్రెజరీ అధికారి ఆర్ఎస్ కుమార్



విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధులు, సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీవీబీ బి.జగదీష్



ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్‌పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.లక్ష్మణరావు



ఏపీ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖాధికారి డీవీఎస్. రాంప్రకాశ్



పంచాయతీరాజ్ సర్కిల్ (ఇంజనీరింగ్ విభాగం) పర్యవేక్షక ఇంజినీర్ జీఎస్ఆర్ గుప్తా



కలెక్టరేట్ పరిపాలన అధికారి బీఎస్.దేవ్‌ప్రసాద్



ప్రత్యేక ఉప తహసీల్దార్, కలెక్టరేట్ (కేఆర్ఆర్‌సీ) ఎ.సుభాష్



వి.నీలిమ, సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్

విజయనగరం అర్బన్: భారత 75వ గణతంత్ర దినోత్సవం పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న 384 మంది అధికారులు, ఉద్యోగులకు అవార్డులు ప్రకటించారు. వారందరికీ కలెక్టర్ నాగలక్ష్మి ప్రశంసాపత్రాలను అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందుకున్నవారు వీరే..

విజయనగరం కలెక్టరేట్‌లో..
బీఎస్. దేవ్‌ప్రసాద్, ఎ.సుభాష్, పి.చిరంజీవి, శివ అన్వేష్, కె. ప్రవీణ్‌కుమార్, కె.భరత్ కుమార్, వి.గౌరి చైతన్య,
కంప్యూటర్ ఆపరేటర్లు: షేక్‌సర్దార్, సీహెచ్ మహేష్, ఎ.ఎస్.ఎస్.ప్రకాశరావు, ఎం.వీరన్న,
ఆఫీస్ సబార్డినేట్‌లు: వి.రవికుమార్, వి.జగదీష్
రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో..
ఎం.ప్రభాకర్‌రావు, బీఎస్ ఎస్ ప్రసాద్, ఎస్.కోటేశ్వరుడు, బోనెల ప్రసాద్, తానవరపు రమేష్, ఎస్.రామలక్ష్మి, ఎస్ఎస్ఎస్ఎన్ రాజు, అరికి పవన్ కుమార్, కె.రవి, బి.దేవి, కంచెర్ల డేనియల్ రాజు, ఎం.డి.జహీర పాహీన్ భాను, ఎం.త్రినాథ్.
చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయం..
పీఐ మహేశ్వరరావు, ఎ.సురేష్, పి.వెంకటలక్ష్మి, బి.సంతోష్ కుమార్, బి.సంతోషికుమారి, కె.గిరిధర్, పి.నాగమణి, ఎస్.భారతి, ఎం.కార్తీక్
బొబ్బిలి రెవెన్యూ కార్యాలయం..
బి.రత్నకుమార్, పి.శశికళ, చింతాడ సుమ, ఎల్.విజయలక్ష్మి, గేదెల వేణు, షేక్ షాహీద్, ఎం.జయలక్ష్మి
భూ సేకరణ యూనిట్-2 చీపురుపల్లి..
కాగాం వరప్రసాద్, బీర హరినాథ్
జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం..
ఆర్.గోవిందరావు, ఎస్.తిరుమలరావు, హెచ్.ఉపేంద్ర, జె. మురళి, ఎం.శంకరరావు, ఎస్.కృష్ణమూర్తి, ఆర్.జయంతి, కేకేకే.నాయుడు, బి.కేశవరావు, కె.గౌరీకుమార్, బి.రామలక్ష్మి, కె. అన్నపూర్ణ, మహమ్మద్ ఇబ్రహీం, పి.సత్యనారాయణ, సీహెచ్ సత్యనారాయణ, కె.నరసింహమూర్తి, టి.శ్రీనివాసరావు, షేక్ షఫీ, ఆర్.భాస్కరరావు, కె.దామోదరరావు, కె.దాలిబాబు, కె. ఎర్రినాయుడు, ఎం.ధనలక్ష్మి, సీహెచ్ స్వామినాయుడు, పి.ఈశ్వరరావు, పి.సత్యనారాయణ, బి.రవికుమార్, ఎల్.భారతి, ఎం.వి.రమణ, ఎల్ రమణమ్మ, డి.విజయ్, ఎల్.శ్రీను, బి. మీనాక్షి, ఎ.అలేఖ్య, కె.జయకృష్ణ, పి.దేవి, ఎం.కృష్ణ, పి.రంగారావు, డీఏకే.రాజు, సీవీఎం నాయుడు, ఎం.గోవిందం, కె.రామారావు
పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో..
కె.సూర్యనారాయణ, కేవీ.బాలకృష్ణ, టి.సత్యమంగవేణి, బి.పోలినాయుడు, యు.ఉదయ్‌కుమార్, ఎస్.సంజీవరావు, ఎస్. అప్పలనాయుడు, ఎస్.రామునాయుడు, ఎల్.వెంకటరమణ, బి.రవి, జేవీ.శ్రీనివాసరావు, కె.రామారావు, కె.గౌరీశంకరరావు, సీహెచ్ సత్తిబాబు, బి.గంగరాజు, పి.బంగారునాయుడు
5వ బెటాలియన్, చింతలవలసలో..
జి.కృష్ణమూర్తి, బి.ప్రసాదరావు, వి.అప్పారావు, జి.మురళి, బి. శ్రీనుబాబు, వై.శ్రీనివాసరావు, ఆర్.ప్రభాకరరావు, డి.పరదేశి, ఎం. వేణుగోపాలరావు, జె.రమణయ్య, పి.జగదీశ్వరరావు, బి.బైరాగి, ఎస్.కుమార్ దత్, వీఎల్‌జే కుమారి, టి.లక్ష్మి
ఏపీ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ..
వై.అశోక్‌కుమార్, పి.సందీప్, కె.చంద్రశేఖర్, కె.శ్రీనివాసరావు, ఎ. ప్రశాంత్‌కుమార్, ఎం.ప్రసాద్
కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌స్టేషన్‌లో..
వి.శ్రీనివాసరావు, ఎం.రమేష్
అవినీతి నిరోధక శాఖలో..: ఐ.మురళి, ఎ. ప్రవీణ
రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం..
ఎం.రవి కిశోర్
ప్రాంతీయ నిఘా విభాగం..
బి.వెంకటరావు, సీహెచ్.శ్రీను
స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో..
ఎస్.రాజేశ్వరి, జి.గిరీష్, సీహెచ్.లోకాభిరామ్, ఎం.డి.జె.బాషా, ఎస్.రవికుమార్, ఆర్.వసంతకుమార్, ఎస్.రేవతమ్మ
జిల్లా జైళ్ల శాఖ..
టి.అప్పలనాయుడు, పి.నాగేశ్వరరావు
రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ..
ఎ.కీర్తిప్రియ, బి.హిమబిందు, వి.రమ్య, పి.స్వాతి
సర్వే, భూమి రికార్డుల శాఖ..
ఎస్.ఈశ్వరరావు, బీఎస్ఎన్.ప్రసాద్, సీహెచ్.గణపతిరావు, పి.ఎన్.ఎస్.వర్మ, ఎస్.నరేష్‌రెడ్డి, ఎ.మహేష్, బి.నాగరాజు
జిల్లా పౌరసరఫరాల శాఖ..
ఆర్.ధనం, ఎస్.నారాయణరావు, చందక రాము
ఏపీ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ..
సిరికి రాజి, డోప్పా రమణమూర్తి, నడిపల్లి రాధాలక్ష్మి, పాండ్రంకి శ్రీనివాసరావు
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ..
డాక్టర్ ఆర్.అచ్యుతకుమారి, వై.మణి, డాక్టర్ ఎం.రాజేష్‌వర్మ, కె.వి.చంద్రశేఖరరాజు, డి.ధర్మారావు, బి.నాగేశ్వరరావు, ఎస్.అనిల్ కుమార్, బి.పద్మలత, తెంటు ఉమామహేశ్వరి, ఎల్ఎల్ఎస్ మూర్తి, సీహెచ్.ఈశ్వరరావు, ఆర్‌వీ రమణ, కె.ఆదిలక్ష్మి, జి.సుజాత
జిల్లా వైద్య విధాన పరిషత్..
వీవీ రవితేజ, డి.శంకర్‌రావు, ఎస్.అనుపమ, ఎస్.హరికృష్ణ, డాక్టర్. జి.అర్చన, బి.రమేష్, డాక్టర్ ఎం.గీతాభవాని, సీహెచ్.సన్యాసమ్మ
ప్రభుత్వ వైద్య కళాశాలలో..
డాక్టర్ కె.ఎస్.ఎస్.సరోజిని దేవి, డాక్టర్ బి.సుదర్శి, డాక్టర్ జెడ్.శరత్ బాబు నాయక్
ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి..
డాక్టర్ అరుణ శుభశ్రీ, డాక్టర్ మణికుమార్
ఆఫీస్ ఆఫ్ కమిషనర్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ..
డాక్టర్ అనిల సునందిని, డాక్టర్ ఎల్.శైలజ, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ శశిభూషణరావు, డాక్టర్ డి.కల్యాన
ఏపీ వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ..
ఎం.ఎస్.వైకుంఠరావు, బి.నాగరాజు
మున్సిపల్ ఏరియా పేదరిక నిర్మూలన మిషన్..
టి.నూర్జహాన్, టి.ఆదిలక్ష్మి, బి.కనకమహాలక్ష్మి, ఎస్.భానుప్రకాష్ నాయుడు
నగర పాలక సంస్థ..
పి.సీతారామమూర్తి, బి.వినోద్‌కుమార్, వి.నరసింగరాజు, ఎం.ఇందు, పి.రాంబాబు, ఎస్.ఉదయకాంత్, ఎన్.రమేష్.
నెల్లిమర్ల పంచాయతీ..:
బి.నరేష్ కుమార్
బొబ్బిలి పురపాలక శాఖ..
బీఎం.శివ ప్రసాద్, బి.ఈశ్వరరావు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్..
సీహెచ్.శ్రీనివాసరావు, బీవీ రమణరాజు, ఎల్.ప్రసన్న కుమార్
సాంఘిక సంక్షేమ, సాధికారత శాఖ..
ఎస్.భాస్కరరావు, ఎం.శ్రీనివాసరావు, ఎల్.వెంకటలక్ష్మి
సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ..
ఎ.రాణిశ్రీ, వి.ఉమామహేశ్వరరావు
కార్మిక శాఖ..
కె.గౌరీశంకరరావు, పి.జి.సాయిధీరజ్
మార్కెటింగ్ శాఖ..: కె.జ్యోత్స్న ప్రియాంక
జిల్లా విద్యాశాఖ..
డి.చంద్రశేఖర్, కె.కల్యాణ్ కుమార్, టి.శ్రీను, పి.రామారావు
సమగ్ర శిక్ష..: వి.కృష్ణవేణి
జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ..
ఎ.మాధవరావు, ఎ.వెంకటరావు
విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ..
ఎస్.మణి, ఎస్.రామునాయుడు
నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ..
తరుణ్‌కుమార్ పట్నాయక్, పి.శాంతిప్రియ
ప్రణాళికా శాఖ..
ఎం.వి.వరహాలరావు, ఎం.కృష్ణ, ఎ.బాలమోహన్
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ..
కేవీఎన్.రాజరాజేశ్వరి, బి.అనూరాధ, బి.సత్యవతి, వై.హైమావతి
పట్టు పరిశ్రమ శాఖ..: దేశి ఉషారాణి
జిల్లా నీటి యాజమాన్య సంస్థ..
ఎస్.శారదాదేవి, ఎస్.జగదీశ్వరరావు, పి.పైడిరాజు, సీహెచ్.శ్రీనివాస్, జి.అరుణ
జిల్లా పశుసంవర్ధక శాఖ..
డాక్టర్ వైవీ రమణ, డాక్టర్ బి.సత్యనారాయణ, డాక్టర్ సీహెచ్.రాజ తిమ్మారెడ్డి, డాక్టర్ ఎం.రాజేశ్వరి, కె.శ్రీనివాసరావు
జిల్లా పంచాయతీ శాఖ..
ఐవీ లక్ష్మి, ఎంబీ రాజేంద్ర ప్రసాద్, సీహెచ్.పుష్పలత, జి.సంతోష్, కె.పవన్‌కుమార్, కె.శ్రీనివాసరావు
డీఆర్‌డీఏ వైఎస్ఆర్‌కేపీ..
కె.సావిత్రి, ఎంఎస్ఎస్.రోజా, ఎం.జయశ్రీ, పి.రామునాయుడు, కేపీఎల్.మహేష్, ఎ.చిరంజీవి, బి.రవికుమార్, పి.మధుమహేష్, ఎస్.ద్రాక్షాయణి, జి.సుధ
వ్యవసాయ శాఖ..
మజ్జి శ్యామ్‌సుందర్, పైలనవీన్, కటకం సోమేశ్వరి, నార్ని కృష్ణ కిశోర్, నెల్లినీలాద్రి నాయుడు, గేదెల రాము, బి.రమేష్, ఎం.సంతోషి, ఎం.శ్రావణి, పైల రాము
సహకార శాఖ..
బి.ఈశ్వరరావు, జి.ఝాన్సీలక్ష్మీబాయి
యువజన సర్వీసుల శాఖ..: ఎ.దుర్గా ప్రసాద్
జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ..
మద్దిల శ్రీనివాస్, గుడ్ల భార్గవి
జిల్లా ప్రజారవాణా శాఖ..
కె.రవిశంకర్ ప్రసాద్, వి.శ్రావ్య, ఎస్.రమేష్
జిల్లా ఉద్యాన శాఖ..
కె.శైలజ, ఎ.రాజశేఖరం, ఎం.సతీష్
గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ..
వి.యుగంధరరావు, జె.వైకుంఠం నాయుడు, ఆర్.రామకృష్ణారావు
జిల్లా పరిశ్రమల శాఖలో..: బి.శశికళ
జిల్లా మత్స్యశాఖ..: జె.శ్రీనివాసరావు
జిల్లా ఉపాధి కార్యాలయం..: వై.వై.అప్పన్న
జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత శాఖ..
ఎం.యశోధనరావు, రైజ్ బాషా, ఎస్.అప్పలనర్సయ్య
జిల్లా అటవీ శాఖ..: యూవీఎస్.ప్రసాద్, బి.రాజేశ్వరి, యు.శ్రీనివాసరావు
పర్యవేక్షక ఇంజినీర్ (పంచాయతీ రాజ్) సర్కిల్ శాఖ..
సీహెచ్‌వీ అప్పారావు, పి.చంద్రశేఖరరావు, కె.ఆనందరావు, కె.రాజేశ్వరరావు, జి.సురేష్
జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత శాఖ..
కె.కిశోర్, టి.కృష్ణ, కె.సూర్యనారాయణ
ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయం..
బి.ఆదినారాయణ, కోన సన్నిబాబు, టి.త్రినాథరావు
రహదారులు, భవనాల శాఖ..
ఎస్‌వీ రమణ, డి.బెంజిమెన్, ఎస్.శ్రీనివాసరావు
లీడ్‌బ్యాంకు..
సీహెచ్.విజయ సుబ్రహ్మణ్యం, డి.రామకృష్ణరాజు, శివ ప్రసాద్ మిశ్రా, పైడి శ్రీలత, సూర్యనాదెళ్ల, పి.లక్ష్మీప్రియ
జిల్లా ఖజానా కార్యాలయం..
కె.శ్రీనివాసరావు, పి.వీరన్నదొర
జిల్లా ఆడిట్ శాఖ..:
చింతల తిరుపతినాయుడు
జిల్లా ప్రజా పరిషత్..
బి.కల్యాణి, ఎంవీబీ సుబ్రహ్మణ్యం, టి.ప్రవీణ్‌కుమార్, కె.పుష్పలత, సీహెచ్.మురళి, జీవీ అశోక్, బి.వెంకటకృష్ణ
జిల్లా గ్రామ, వార్డు సచివాలయ శాఖ..
రేకపల్లి నవీన్‌కుమార్, కొల్లి శ్రీనివాసరావు, పాదిలాపు పోలి నాయుడు, మొగలపు అనిల్‌దేవ్, ఆనందవల్లి, కొవ్వాడ రమేష్ నాయుడు, గుత్తి ఉమామహేశ్వరి, పోలిపల్లి అశోక్ కుమార్, ఇమంది సునీత, పెంకి కమలకుమారి, సిరిపురపు సత్యవతి, వల్లి తేజ చంద్రకుమార్, డి.సత్యవతి, పాల్ రీనా, సొదారాణి అరసాడ, వుజ్జురి చందన, ధనుకొండ గణేష్.

పోలీస్‌శాఖలో ప్రతిభావంతులకు సేవాపతకాలు

విజయనగరం క్రైమ్: జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభావంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి గతంలో ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ డీజీ కమాండేషన్ డిస్క్ అవార్డ్స్-2021కి గాను రాష్ట్ర ప్రభుత్వం అందించిన సేవాపతకాలను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్‌లో అవార్డులు అందజేశారు. డీజీ కమాండేషన్ డిస్క్ అవార్డ్స్ తీసుకున్న వారిలో ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ సీఐ బి.వెంకటరావు, సీసీఎస్ ఏఎస్సై ఎ.గౌరీశంకర్, హెచ్‌సీ బి.శ్రీనివాసరావు, వన్‌టౌన్ పీసీ జి.హేమంతకుమార్, టూటౌన్ పీసీ ఎం.వాసు, బొబ్బిలి పీసీ ఆర్‌గౌరినాయుడు, పెదమానాపురం ఉమెన్ పీసీ పి.చిన్నమ్మలు, రాజాం పీసీ వి.వెంకటరమణ, ఆర్ఎ.వలస పీసీ పి.శివ, అదేవిధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం -2023కి గానూ ఎస్బీ సీఐ కేకేవీ .విజయనాథ్‌కు ఉత్తమ సేవాపతకం, దిశ డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావుకు సేవాపతకం, ట్రాఫిక్ ఏఎస్సై కె.నూకరాజుకు సేవాపతకం, ఏఆర్ హెచ్‌సీ ఎల్.వెంకటరమణకు సేవాపతకం, డీటీసీ పీసీ ఎం.వెంకట రామ సింహాచలానికి సేవాపతకాలు, తీవ్రవాద కార్యకలాపాలను నిరోధించడంలో సమర్థవంతంగా పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రదానం చేసే అంత్రిక్ సురక్ష సేవా పతకం-2020కి గాను ఏఆర్ ఎస్సై వి.కుమారస్వామి, ఏఆర్ పీసీలు ఎస్.వెంకటేశ్వరరావు, పి.సూరిబాబు, కె.బంగారి, పి.నాగరాజులకు కలెక్టర్ నాగలక్ష్మి అందజేశారు. పతకాలు పొందిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఎం.దీపిక, అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఏఆర్ డీఎస్పీ ఎం.ఎం.సాల్మన్, ఇతర పోలీస్ అధికారులు అభినందించి, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు



శ్రీ ఆర్.ఎ.ఎస్.కుమార్ గారు
జిల్లా ఖజానా మరియు లెక్కల అధికారి (అదనపు బాధ్యతలు)
విజయనగరం

గౌ॥ శ్రీ ఆర్.ఎ.ఎస్ కుమార్ గారు జిల్లా ఖజానా మరియు లెక్కల అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిర్విరామంగా శ్రమిస్తూ, ఎన్నో సవాళ్ళను అధిగమిస్తూ, అందరి మన్ననలు పొందుతూ, నిర్విరామ కృషితో, మాకు మార్గదర్శకులుగా విజయనగరం జిల్లా పేరు ప్రతిష్ఠలు ఇనుమడింపజేస్తూ ముందుకు కొనసాగుతున్న తమరి విశిష్ట సేవలకు జిల్లా కలెక్టర్ గౌ॥ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి గారి చేతుల మీదగా అవార్డు రావటం చాలా ఆనందదాయకం. ఈ శుభసందర్భంగా తమరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ...

విజయనగరం జిల్లాలో పనిచేయుచున్న
ఉపఖజానా అధికారులు మరియు ఖజానా సిబ్బంది

కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత



నారాయణమ్మకు ట్రై మోటార్ సైకిల్‌ను అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం రూరల్: జిల్లా పరిషత్ పరిధిలో విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొందిన ఉద్యోగులు, కారుణ్య నియామకాల్లో భాగంగా ఉద్యోగం పొందిన వారికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. కారుణ్య నియామకంలో బి.రమ్యశ్రీకి ఎల్.కోట జెడ్పీ ఉన్నత పాఠశాలలో, బొత్స హరితకు చింతాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జూనియర్ సహాయకులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. అలాగే పదోన్నతులు పొందిన ఎల్.ముఖేశ్వరరావును సాలూరు ఎంపీడీవో కార్యాలయంలో, డి.దుర్గాప్రసాద్‌ను పార్వతీపురం పీఐయూ డివిజన్‌లో టైపిస్టులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. రాజాన భారతిని ఉద్దవోలు జెడ్పీ ఉన్నత పాఠశాల కార్యాలయం సహాయకురాలిగా నియామకపత్రం అందజేశారు. ఆఫీస్ సబార్డినేట్లుగా విధులు నిర్వహిస్తున్న కె.రమేష్‌కుమార్‌ను పూసపాటిరేగ ఎంపీడీవో కార్యాలయంలో, బి.అఖిల్‌కుమార్‌ను పార్వతీపురం పీఆర్ఐ డివిజన్‌లో టైపిస్టులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కె.రాజ్‌కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రై మోటార్ సైకిల్ పంపిణీ

తెర్లాం మండలం నందబలగలో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న వికలాంగురాలు ఎం.నారాయణమ్మకు జెడ్పీ నిధుల నుంచి కొనుగోలు చేసిన రూ.1.2 లక్షలు విలువ చేసే ట్రై మోటార్ సైకిల్‌ను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు జెడ్పీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, బొబ్బిలి, గంట్యాడ జెడ్పీటీసీ సభ్యులు ఎస్.శాంతకుమారి, వర్రి నరసింహమూర్తి, అధికారులు, జెడ్పీ కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి



మృతురాలి ఇంటి దగ్గర సిబ్బందితో కలిసి విచారణ చేపడుతున్న సీఐ వెంకటేశ్వరరావు

భోగాపురం: మండలంలోని మహరాజుపేట గ్రామానికి చెందిన ముద్దాడ అప్పయ్యమ్మ (76) తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ సంఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అప్పయ్యమ్మ భర్త కొన్నేళ్ల క్రితం చనిపోవడంతో ఒంటరిగా మహరాజుపేట గ్రామంలో నివాసముంటోంది. రోజూ పగటిపూట బయటకు వచ్చి తిరిగే అప్పయ్యమ్మ శుక్రవారం ఇంట్లో నుంచి బయటకు రాకపోవడంతో చుట్టు పక్కల వారికి అనుమానం వచ్చి రాజాపులోవలో ఉన్న ఆమె కుమార్తె నల్ల గంగమ్మకు సమాచారం అందించారు. దీంతో ఆమె మహరాజుపేట గ్రామానికి చేరుకుని తన తల్లి ఇంటి తలుపులు తెరిచి చూడగా అప్పయ్యమ్మ శవమై కనిపించింది. ఆమె ఒంటి మీద ఉన్న సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు (గాజులు, గొలుసు) కనిపించకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని సుందరపేట సీహెచ్‌సీకి, అక్కడినుంచి విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, సీఐ వెంకటేశ్వరరావు అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.

సాక్షి క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
■ Call centre Service మీ రాజకీయ మరియు వ్యాపార అభివృద్ధి కొరకు సంప్రదించండి. ఫోన్. 8885056571. [H-801655]

WANTED
■ శ్రీ పాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు) లో ప.గో జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. వయస్సు 30 సం॥లోపు జీతం, వసతి+భోజనం +టిఫిన్ +టి ఫ్రీ. సంప్ర: 9346621376 [P-779408]
■ బాలాజీ జంక్షన్, తగరపువలస పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: రూ.10,000/- నుండి 12,000/- Age: 21-25 ✆ : 73967 46222, 78421 81184 [R-225]
■ Vacancy in TATA Group : No Boss, No Pressure Monthly Salary, Incentive, Bonus, Foreign Trips. Income 50,000 + Age 27 + M/F, House Wives. Ph : 94403 24333 [V- 1792]
■ వైజాగ్‌లోని ప్రముఖ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు 24 గంటలు సేవ చేయుటకు M/F, లేడీ వంట మనిషి కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. ఫోన్ : 99899 93756 [V- 899]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258899 / 9640468899. [H-787876]
■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 - 40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 9014885406 [HA-1135]
■ రెయిన్‌బో కంపెనీలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు కావలెను 10th ఇంటర్ పాస్/ఫెయిల్ కమీషన్ ఇవ్వబడును. 2 వీలర్ కంపల్ సరీ Ph: 9398981980 [H-788133]
■ నోబుల్ హెల్త్‌కేర్ సర్వీసెస్ విశాఖపట్నం నందు వృద్ధులు, బెడ్ రీడన్ పేషెంట్స్ పక్షవాతం పేషెంట్స్, బేబీ కేర్, కేర్ టేకర్స్ 24 గంటలు పనిచేయుటకు ఓర్పుగల ఆయాలు, నర్సులు ఆడ మరియు మగ కావలెను. వారికి ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత భోజనము వసతి సదుపాయం కలదు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 9346383556, 9441018078, 6301341831. [A-7203]
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233765]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.